Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 273 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :273 | గురువారం 2 అక్టోబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4








పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు

విజయదశమి శుభాకాంక్షలు

నేడు విజయదశమి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.


# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

- జగన్ ఓటమితో ఏపీకి స్వాతంత్ర్యం వచ్చింది..
- పని చేయకపోతే ప్రజల ముందే నిలబెడతా.. సీఎం వార్నింగ్
- కూటమి అధికారంలోకి వస్తూనే ఈ ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం
- 2026 ఆగస్టుకు భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభిస్తామని వెల్లడి
- ప్రజలకు కష్టాలు లేని, ఇబ్బందులు లేని సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నాం
- "మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నాం
- ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నా
- అందులో భాగంగా ఈ రోజు మీ గ్రామానికి వచ్చా
- దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయి



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయనగరం**

జిల్లాలోని గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని ప్రసంగించారు. ఉత్తరాంధ్రకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం చేపట్టామని తెలిపారు. ఎప్పుడో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును కూడా గత పాలకులు ఆలస్యం చేశారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వస్తూనే ఈ ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. 2026 ఆగస్టుకు భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ ప్రాంతానికి పెద్దఎత్తున పరిశ్రమలు వస్తాయని... ప్రతీ నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. సంక్షేమం ఇవ్వడమే - మిగతా4లో



# రాజమహేంద్రవరం-తిరుపతి విమాన సర్వీసు ప్రారంభం

- ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు
- దేవీ నవరాత్రుల్లో తిరుపతికి విమాన సర్వీసులు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నాం
- దిల్లీ, ముంబయికి ప్రారంభించిన విమాన సర్వీసులు నిండుగా నడుస్తున్నాయి
- భవిష్యత్తులో షిర్డీ, వారణాసి, కొచ్చి తదితర ప్రాంతాలకు సర్వీసులు ప్రారంభిస్తాం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, దిల్లీ**

రాజమహేంద్రవరం నుంచి తిరుపతికి విమాన సర్వీసును పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. దిల్లీలోని రాజీవ్‌గాంధీ భవన్ నుంచి ఎంపీ పురందేశ్వరితో కలిసి వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాజమహేంద్రవరం విమానాశ్రయంలో నిర్వహించిన కార్యక్రమంలో - మిగతా3లో



# మావోయిస్టుల కుట్ర భగ్నం భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం

- కౌరగుట్ట అడవుల్లో కోబ్రా 208 బెటాలియన్ ఇటీవలి కాలంలో ముమ్మరంగా మావోయిస్టుల కోసం గాలిస్తోంది
- మావోయిస్టులు పెద్ద మొత్తంలో దాచిపెట్టిన పేలుడు పదార్థాలను, రోజువారీ ఉపయోగించే వస్తువుల డంప్‌ను బెటాలియన్ స్వాధీనం

# ఈ యుగంలో జాతీయ చైతన్య సద్గుణ అవతారం సంఘ్

- ప్రత్యేకంగా రూపొందించిన స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను విడుదల
- దేశ ప్రజలకు శుభాకాంక్షలు..
- విజయ దశమి అనే గొప్ప పండగను జరుపుకోబోతున్నాం
- ఈ ఏడాది విజయ దశమి నుంచి 2026 విజయదశమి వరకు సంఘ్ శతాబ్ది జరుపుతుంది
- సంస్థ శతాబ్ది ఉత్సవాలను వీక్షించే అదృష్టం మాకు కలిగింది








# మండలిలో బలం కోసం కసరత్తు




- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలాన్ని కూడా తీసుకొని గట్టిగానే పోరాడుతోంది.
- ఏపీ శాసనసభలో ఆ పార్టీకి సంఖ్యా బలం తక్కువ
- కానీ శాసనమండలి వేదికగా ప్రభుత్వ నిర్ణయాలను తప్పుపడుతోంది.
- ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులను అడ్డుకుంటుంది

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలాన్ని కూడా తీసుకొని గట్టిగానే పోరాడుతోంది. ఏపీ శాసనసభలో ఆ పార్టీకి సంఖ్యా బలం తక్కువ. కానీ శాసనమండలి వేదికగా ప్రభుత్వ - మిగతా3లో

# స్మార్ట్ సిటీల నిర్మాణం కోసం దక్షిణ కొరియాలో మంత్రుల పర్యటన

స్మార్ట్ లైఫ్ వీక్ ఎక్స్ పోను సందర్శించిన మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు





## శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు

**కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్01:**
పులిచెర్లమండలం కల్లూరులో వెలసిన శ్రీవిరుపాక్షమ్మ ఆలయంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు సందర్భంగా మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం కలసస్థాపన అమ్మ వారికి అభిషేకము, విశేషాలనుకారము, కుంకుమార్చన, మహా మంగళ హారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మంజునాథ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## శ్రీలక్ష్మీ దేవి అలంకారంలో అమ్మవారు



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 01:**
పులిచెర్ల జాంద్రపేట శ్రీమల్లేశ్వర స్వామి ఆలయంలో లక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం కలసస్థాపన అమ్మవారి అభిషేకము విశేషాలనుకారము కుంకుమార్చన మహా మంగళహారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయదారులుగా చెరుకూరి లక్ష్మీపతి నాయుడు గారి కుటుంబ సభ్యులు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో వినియోగ దారులకు ఊరట.

**శాసనసభ్యులు నల్లారి**



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 01:**
అన్నమయ్యజిల్లా పీలేరు కనీస అవసరాలు కలిగిన ప్రతి వస్తువుపై జీఎస్టీ భారం తగ్గించడంతో ప్రజలకు ఊరట లభించిందని పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణ వ్యాపారస్తులు, ప్రజలు వినియోగదారులతో ఆయన పీలేరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస అవసరాలు అయినా ప్రతి ఎలక్ట్రానిక్ వస్తువుల పైన జిఎస్టి భారీగా తగ్గిందని తద్వారా రాష్ట్రానికి 8000 కోట్లు నష్టం వచ్చిన ప్రజలపై ఆ భారం పడకుండా ఉండేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేశారని ఆయన చెప్పారు. అర్హులైన ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పీలేరు కామర్స్ ఆఫ్ ఛాంబర్ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు



**కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 01:**
పులిచెర్ల మండలం కల్లూరు లో వెలసిన శ్రీప్రసన్న గౌరీదేవి సమేత చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు సందర్భంగా మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం కలసస్థాపన అమ్మవారి అభిషేకము విశేషాలనుకారము కుంకుమార్చన,మహా మంగళహారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్ర రావు దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ నిరసన ధర్నాను జయప్రదం చేయండి.

**ఎఐబియస్పీ.**



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 01:**
అక్టోబర్ 9వ తేదీ మాన్యశ్రీ కాన్షిరాం వర్ధంతి సందర్భంగా విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఆల్ ఇండియా బహుజన సమాజ పార్టీ ఆధ్వర్యంలో జరుగు భారత రాజ్యాంగ పరిరక్షణ నిరసన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏ ఐ బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డివి మునిరత్నం కోరారు. అందులో భాగంగా జయరామ్ గౌడ్ , సోమరాజు, మహిళ నాయకురాలు సరస్వతి అధ్యక్షతన పలమనేర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డివి మునిరత్నం మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, క్రైస్తవ మైనార్టీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, దెబ్బ కొట్టాలనే దురుద్దేశంతో కేంద్రంలోని బిజెపి, దాని అనుబంధ సంఘం ఆర్ఎస్ఎస్ రెండు కలిసి రాజ్యాంగంలోని లౌకిక సామ్యవాదం అనే రెండు పదాలను తొలగించాలని ముమ్మరంగా ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. ఆ రెండు పదాల తొలగింపు విషయములో సుప్రీం కోర్ట్ స్పందించి లౌకిక- సామ్యవాదం రాజ్యాంగ స్పూర్తికి అనుగుణంగా ఉన్నందున తొలగించరాదని తీర్పు ఇచ్చినప్పటికీ చట్టాన్ని ఉల్లంఘించి రాజ్యాంగాన్నే మార్చే ప్రక్రియకు ఆర్ఎస్ఎస్ బిజెపి శ్రీకారం చుట్టాయి అన్నారు. ఆ రెండు పదాలు తొలగించడం వలన దేశంలోని 80% మంది ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,ముస్లిం, క్రైస్తవ మైనార్టీలు ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలుకు దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు ప్రాథమిక హక్కులుగా లౌకికత్వయి సామ్యవాదం పునాదులుగా ఉంటాయని గతంలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెల్చి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. భారతీయులలో మత సంబంధమైన వివక్ష ఉండరాదని , తమకు ఇష్టమైన మతాన్ని పాటించి ప్రచారం చేసుకునే హక్కు భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కుల్లో భాగమేనన్నారు. బిజెపి ,ఆర్ఎస్ఎస్ మనువాదాన్ని ముందుకు తీసుకొచ్చి దేశ ప్రజలకు నిత్యం సవాలుగా మారుతున్న మతతత్వయి పెట్టుబడిదారీ విధానాలను తీసుకురావాలనే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు .ఈ కార్యక్రమంలో గుర్రం సుబ్రహ్మణ్యం, నారాయణ శెట్టి, సాంబశివ, వాణి, శాంతమ్మ, చిన్న, మనోహర్, వెంకటపతి, షేట్, శ్రీనివాసులు, సురేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, ఎస్పీల ను కలిసిన పీలేరు శాసన సభ్యులు నల్లారి



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 01:**
అన్నమయ్యజిల్లా పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బుధవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎస్పీ ధీరజ్ కనుబిల్లి ను కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో జరగాల్సిన అభివృద్ధి, చేపట్టాల్సిన పనులు పై కలెక్టర్ తో చర్చించారు .ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు అర్హులందరికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని, అర్హులైన వారికి సంక్షేమపథకాలు అందేలా చూడాలన్నారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్అంటూ జీఎస్టీ 2.0 వల్ల కలిగే పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**గురుసాల కిషన్ చంద్**



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 01:**
గంగాధరనెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండల కేంద్రంలో స్థానిక ఇంచార్జ్ ఎంపీడీవో నాగమణి ఆధ్వర్యంలో, జిఎస్టి నోడల్ ఆఫీసర్ మురళీకృష్ణ సారిద్యంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం, బుధవారం రోజు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సర్పంచులు, వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దినిగా అమ్మలగన్న అమ్మ బోయకొండ గంగమ్మ



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 01:**
అమ్మలగన్న అమ్మ బోయకొండ గంగమ్మ మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా బ్రహ్మోత్సవాల లో భాగంగా అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించారు. ఉదయాన్నే వేద పండితులు అర్చకల ఆధ్వర్యంలో అభిషేకము అలంకరణ నిర్వహించారు. తిరుపతి వేణుగోపాల్ రెడ్డి సుగుణ, పుంగనూరు వెంకటరమణ, గంగిరెడ్డి, శాంతమ్మ,రెడ్డప్ప,శంకరమ్మ, ముఖేష్, శిల్ప,మాదం వారి పల్లికి చెందిన వెంకట నారాయణ రత్నములు అలంకరణకు ఉభయ దారులుగా వ్యవహరించారు. యాగశాలలో జరిగిన వివిధ ఉపమాలలో ఉభయ దారుల ఆధ్వర్యంలో చేయించి ఈవో ఉపకమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో పూర్ణాహుతి గావించారు. అనంతరం ఉభయ దారులకు అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. ఆలయఅర్చక అధికారి సిబ్బంది సేవలు అందించారు.

## దుర్గాదేవిగా అవతరించిన నాంచారమ్మ



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 01:**
మండల కేంద్రమైన చౌడేపల్లిలో గల శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణంలోని నాంచార మ్మ దుర్గాదేవిగా అవతరించారు. దసరా ఉత్సవాలలో భాగంగా ఆలయంలో పలు కార్యక్రమాలు జరిగాయి. ఉదయాన్నే ప్రధానార్చకుడు వశిష్టాచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకము దుర్గాదేవి అలంకరణ నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉభయ దారులు పిల్లారి ఏజెన్సీస్ అధినేత పిల్లారి జీవన్ ప్రకాష్ ఆధ్వర్యంలో భక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

# గ్యాంగ్ రేప్ పై వెంటనే స్పందించిన చిత్తూరు ఎస్పీ కి ,సిపిఐ,ఎన్.ఎఫ్. ఐ. డబ్ల్యూ అభినందనలు తెలిపారు.

**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్01:**
మురుకంబట్టి సమీపంలో ఫారెస్ట్ కు , సంబంధించిన నీవా నగర వనం పార్క్ లో,గత మూడు రోజులకు ముందు మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ చేసిన మానవమృగాలను, దుర్మార్గులను, చిత్తూరుజిల్లా ఎస్పీ,డి.ఎస్.పి వెంటనే స్పందించి నిందితులను అరెస్టు చేసి, పోక్స్ కేసునమోదు చేసి, రిమాండ్ కు తరలించిన జిల్లా పోలీసులను, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐ. డబ్ల్యు జిల్లా కార్యదర్శి కె .విజయ గౌరీ, జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.జమ్మి లాబి, చిత్తూరు నగర కార్యదర్శి బి.కుమారి, నాయకులు అభినందించారు. మైనర్ బాలికపై జరిగిన గ్యాంగ్ రేప్ ను తీవ్రంగా ఖండించారు. సామాన్య ప్రజలు సేద తీర్చుకోవడానికి, కుటుంబ సభ్యులు, మహిళలు వస్తూ ఉంటారు. కానీ కామాం ధువులు కాపుగాచి, ఇలాంటి ఘటనకు పాల్పడడం చాలా దుర్మార్గ మన్నారు .ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడా నికి ముందుకు రాకపోయినా, పోలీసుల జోక్యం చేసుకుని కేసునమోదు చేసి, దర్యాప్తు చేయడంతో నిందితులు దొరికా రని అన్నారు. నిందితు లు మా పార్టీ ,మీ పార్టీ అని ఒకరిపై,ఒకరు చెప్పుకోకుండా, ఏ రాజకీయ పార్టీలకు సంబంధించి ఉన్న ప్పటికీ ,ఇలాంటి కామాంధులను, దుర్మా ర్గులను చేర్చుకోకుండా కఠినచర్యలు తీసుకోకపోతే ,ఆయా పార్టీలకు ప్రజల్లో చెడ్డపేరు వస్తుందని తెలియజేశారు. భవి ష్యత్తులో ఇలాంటిఘటనలు పునరుత్థావం కాకుండా,నివానగరం పార్కువద్ద అటవీశాఖ సిబ్బంది, నీ పోలీసులను మఫ్టీలో గస్తీగా నిర్వహించిఇలాంటి వారి ని గురించి కఠినచర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.




కొద్దిరోజుల వరకు పోలీసులు, అటవీశాఖ అధికారులు, సమన్వయ సెక్రెటరీ నీ పెంచాలని డిమాండ్ చేశారు.

# పేదల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ లక్ష్యం

## ఎంపీ దగ్గు మల్ల
## గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో పరిశ్రమల హబ్ ఏర్పాటు చేస్తా.
## ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 01:**

పేదల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ లక్ష్యమని చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు అన్నారు. బుధవారం పాలసముద్రం మండలం వనదుర్గాపురం గ్రామంలో సిసి రోడ్లు చిత్తూరు ఎంపీ దగ్గు మల్ల ప్రసాద్ రావు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రారంభించారు. అనంతరం వన దురా పురం ఎస్టీ కాలనీలో వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ల అందించారు. అనంతరం ఎస్టి కాలనీ నివసించే వారందరూ తాటి మట్టలో పూరిపాకలో జీవిస్తున్న దాన్ని చూసి వెంటనే వీరికి ఇంటి స్థలాలు మంజూరు చేసి ఎన్టీఆర్ గృహాల ద్వారా ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు ఎంపీ ఎమ్మెల్యే తెలియజేశారు. టిడిపి యువ నాయకుడు ప్రకృతి షెల్టర్ చైర్మన్ తాళ్లూరు శివ ,టిడిపి మహిళా నాయకురాలు ఇంది రమ్మ, పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ మనాయుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరుల్ నాదన్ పాలసముద్రం టిడిపి యువ నాయకుడు సెల్వం,శేఖర్ రాజు, సాయి, విక్రమ్ జిల్లా సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, సహకార సంఘ అధ్యక్షుడు జనార్దన్ రాజు వెదురుకుప్పం సహకార సంఘ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మహేష్ , శిల్పా, మండల అధ్యక్షుడు స్వామి దాస్,తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు




**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 01:**

అన్నమయ్యజిల్లా పీలేరురాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని కె.వి పల్లి మాజీ జడ్పీటీసీ జయరామ చంద్రయ్య శ్రీనివాసులు రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పార్టీ కోసం కష్టపడే వాళ్లకే పదవులు దక్కుతాయని కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి ప్రతి ఒక్కరు అండగా నిలవాలన్నారు.

# ఎన్టీఆర్ భరోసాపెన్షన్ కార్యక్రమం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 01:**

వెదురుకుప్పం మండలం పేరుమళ్ళుపల్లి గ్రామం నందు గత నెల చిన్నముత్తయ్య మరణించడంతో భార్య రెడ్డమ్మకు జీవిత భాగస్వామి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్న వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జి,మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు స్థానిక మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి సర్పంచ్ శశికళ ఆనంద రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు బోడిరెడ్డి. రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి దనంజుయులు, సోషల్ వెల్ఫేర్ గుణశేఖర్ టిడిపి నాయకులు శ్రీనివాసులు, తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన మాజీ వైస్ ఎంపీపీ చెంచు రెడ్డి



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 01:**

తిరుపతిలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని పులిచెర్ల మండలం మాజీ వైస్ ఎంపీపీ వైసీపీ నాయకులు చెంచు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ మీ అభిమానం ఆదరణ మరువలేదని,అన్నివేళలా అందరికీ అండగా ఉంటానని అన్నారు.

# గంగమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 01:**

ఎస్.ఆర్.పురం మండలం తయ్యూరు పాయకట్టు ఇలవేల్పు శ్రీ ఆరిమాని గంగమ్మ తల్లి దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ విప్ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ బుధవారం అమ్మవారికి పట్టు వస్త్రాలను మేళతాళాల నడుమ ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు . ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు ఆలయ ఈవో వెంకట రాయల్, ఆలయ ప్రధాన అర్చకులు వెంకటచలపతి ఆచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి అర్చకుల బృందం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, సహకార సంఘ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్,ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు హిమాచలపతి రెడ్డి జలంధర్ నాయుడు సిద్దయ్య శెట్టి వెంకటరామయ్య, టిడిపి యువ నాయకుడు పైనేని మురళి పుల్లూరు బాబు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్, మాజీ సర్పంచ్ కుప్పయ్య సింగల్ విండో డైరెక్టర్ నాగరాజ్, రాజాజీ, బాలాజీ నాయుడు గజేంద్ర సురేష్ గల్లా, జనసేన యువ నాయకుడు చందు, మైనారిటీ నాయకుడు ఖాదర్ బాషా, దొరస్వామి నాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న తెలుగు తమ్ముళ్లు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 01:**

వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లె పంచాయతీ గుర్రంవారి కండిగలో కనకదుర్గమ్మ నవరాత్రిఉత్సవాల్లో భాగం గా తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి,బోమ్మయ్యపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటాద్రి నాయుడు,సొసైటీ డైరెక్టర్ మనోహర్ నాయుడు సీనియర్ నాయకులు నాగరాజు రెడ్డి, శ్రీరాములు నాయుడు, నరసింహారెడ్డి,మహిళ నాయ కురాలు రాణి దిలీప్ రెడ్డి, రాజు విద్యా సంస్థల అధినేత ప్రసాద్ రాజు,సోక్రటీస్ కరస్పాండెంట్ గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పీకేఎం ఉడా చైర్మన్ ను సన్మానించిన టిడిపి నాయకులు



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 01:**

పలమనేరు కుప్పం మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ను పలమనేరు టిడిపి నాయకులు బుధవారం సన్మానించారు. పీకేయం ఉడా చైర్మన్ గా డాక్టర్ సురేష్ బాబు బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా పలమనేరు టీడీపీ కార్యలయానికి విచ్చేయగా స్థానిక నేతలు ఆయన్ను కలసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈనెల 6వ తేదీ సోమవారం కుప్పంలో జరగనున్న తన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి విచ్చేయాలని ఈ సందర్భంగా పీకేయం ఉడా చైర్మన్ అందరినీ ఆహ్వానించారు. కుప్పంతో పాటు పలమనేరు అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడ్, బ్రహ్మయ్య, ఖాజా పీర్,నాగరాజు, మదన్, శ్రీధర్,బిఆర్సి కుమార్,మండల నాయకు లు నాగరాజు రెడ్డి, పెద్దబ్బ,జగదీష్ నాయుడు తదితరులున్నారు.

# మహిషాసుర మర్దిని గా వైష్ణవి దేవి

**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 01:**



చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంబు శ్రీవైష్ణవి దేవి ఆలయంలో దసరా నవరాత్రులలో పదవ రోజున 'మహిషశురా మర్థిని' అలంకారం లో దర్శనం ఇచ్చిన వైష్ణవి దేవి బుధవారం రోజు ఉభయ దారులుగా చింతమాకులపల్లి కు చెందిన వెంకట్ రమణ,రమాదేవి, మేలుం దొడ్డికి చెందిన శ్రీరాముల రెడ్డి, కాంతమ్మ,తిరువని పల్లికి చెందిన మునిరాజా,ప్రమీల, బెంగళూరుకు చెందిన శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి, బెంగళూరుకు చెందిన రమేష్, లక్ష్మి బెంగళూరుకు చిన్నా రెడ్డప్ప రెడ్డి రతీదేవి,ఆలయ ధర్మకర్త వినోద్ రెడ్డి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 01:**

మండలపరిషత్ కార్యాలయం మండలం లోని రైతు సేవా కేంద్రాలలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ పథకం లో భాగంగా ట్రాక్టర్లు, ట్రాక్టర్ విడిభాగాలు, వ్యవసాయ యంత్రపరికరాలు, డ్రిప్ పరికరాలు, పాలక్యాన్లు మొదలైన రైతులకు ఉపయోగపడే వస్తువులపై జిఎస్టి 12 శాతం నుండి 5 శాతం కు ప్రభుత్వం తగ్గించినట్లు వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్ వ్యవసాయ అధికారి మోహన్ కుమార్, వెటర్నరీ డాక్టర్ దినేష్ ఏఈఓ శివ శంకర్ పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై శిక్షణ

**పెనుమూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్01:**

పెనుమూరు ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసరాలు మరియు ఇతర వస్తువులపై అమలు చేస్తున్న తగ్గింపుపై అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామ సచివాలయ సెక్రటరీలు, సిబ్బందికి విపులంగా వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పి. రుద్రయ్య నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన బియ్యం, గోధుమలు, పప్పులు, నూనెలు, పాల ఉత్పత్తులు వంటి నిత్యావసర వస్తువులు తగ్గిన ధరలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ముఖ్యం గా వ్యవసాయానికి సంబంధించి డ్రోన్, వ్యవసాయ పరికరాలు కూడా గణనియంగా తగ్గడం శుభపరిణామం. అదేవిధంగా విద్య, ఆరోగ్యం, చిన్న స్థాయి పరిశ్రమలకు సంబంధించిన వస్తువులు, సేవలపైనా జీఎస్టీ రేట్లు తగ్గించడం వలన సాధారణ ప్రజలకు నేరుగా ప్రయోజనం కలుగుతుందని వివరించారు.ఈ అవగాహన సమావేశంలో సెక్రటరీలు తమ ప్రాంతాల్లో ప్రజలకు ఈ సమాచారం చేరవేయాలని, తగ్గిన ధరల ప్రయోజనాలను ప్రతి ఇంటికి తెలియజేయాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ నిర్ణయాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎంపీడీఓ నిలకంటేశ్వర్ రెడ్డి,తహసీల్దార్ శ్రావణ్ కుమార్, వ్యవసాయ అధికారి సుహార్ లత పాల్గొన్నారు.



# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

కాదు.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని... చివరి రక్తపు బొట్టు వరకూ ప్రజల కోసమే పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు కష్టాలు లేని, ఇబ్బందులు లేని సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. లంచాలు లేకుండా ప్రజలకు సుపరిపాలన అందించే బాధ్యత తీసుకున్నామన్నారు. వాట్సాప్ ద్వారా పౌరసేవలు అందిస్తున్నామని... రహదారులను కూడా బాగు చేస్తున్నామని చెప్పారు. ఇచ్చే సంక్షేమం, చేసే అభివృద్ధి వల్ల ఆర్థికంగా వృద్ధిలోకి వచ్చిన వారు సమాజంలో అట్టడుగున ఉన్నవారిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. పీ4 ద్వారా లక్ష మంది మార్గదర్శకులు 10 లక్షల మంది పేదల్ని వృద్ధిలోకి తెస్తారన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించి మెరుగైన జీవన ప్రమాణాలు అందించడానికే పీ4 కార్యక్రమమని చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఆడబిడ్డలకు స్వేచ్ఛ, రక్షణ కల్పించటంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు సీఎం. ప్రజలు ఆశీర్వదిస్తేనే టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా ప్రభుత్వం ఏర్పాటు చేశాయన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. ప్రజలకు సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులదని తెలిపారు. బాగా పనిచేయకపోతే గతంలో తిట్టేవాడినని ఇప్పుడు ప్రజల ముందు నిలబెడతా అంటూ వార్నింగ్ ఇచ్చారు. ప్రజల బాగోగుల కోసం నిర్దిష్టమైన విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

**15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చాం**

ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదికలో గ్రామస్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

"మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నాం. ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నా. అందులో భాగంగా ఈ రోజు మీ గ్రామానికి వచ్చా. దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారు. వందలో 13 మందికి



పింఛను ఇస్తున్నాం. అందులో 59 శాతం మహిళలకే అందిస్తున్నాం. ఒక్క పింఛన్‌తో మాత్రమే సరిపెట్టలేదు. సూపర్ సిక్స్ ... సూపర్ హిట్ చేశాం. అన్ని పథకాలు అమలు చేశాం. ఆడబిడ్డలు కష్టపడకూడదని ...ఆనాడు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఈనాడు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. స్త్రీ శక్తి పథకం ద్వారా ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చు పథకం ప్రారంభించిన 45 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది తెదేపా ప్రభుత్వం. డ్వాక్రా రుణాలు తీసుకున్న ఆడ బిడ్డలు తిరిగి కడుతున్నారు. పెద్ద పెద్ద వాళ్లు తీసుకున్న రుణాలు కట్టలేదు గానీ.. ఆడబిడ్డలు మాత్రం తిరిగి చెల్లిస్తున్నారు.

ఆదాయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. రైతు ఆదాయం పెరగాలి. ఒకప్పుడు రైతును పట్టించుకునే పరిస్థితి లేదు. ఆహారపు అలవాటలు మారాలి. విజయనగరం జిల్లా పేదరికంలో ఉంది. తగినంత సాగునీరు లేదు. కానీ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుంది. ఇప్పటికే రైతు భరోసా ఒక్కో రైతుకు రూ.6వేలు వేశాం. ఇంకా రూ.14 వేలు వేస్తాం. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించాం. యువతకు అండగా ఉంటా. ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చాం. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తద్వారా 9 లక్షల ఉద్యోగాలు వస్తాయి" అని సీఎం వివరించారు.

**జగన్ ఓటమితో ఏపీకి స్వాతంత్ర్యం వచ్చింది..**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లో పెన్షన్ల రూపంలో పేదలకు రూ.48,019 కోట్లు ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పెన్షన్ డబ్బును 10 రేట్లు పెంచిన ఘనత టీడీపీదే అని ఉద్ఘాటించారు. విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు తెలుగు రాష్ట్రాల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమం అమలులో ఎన్డీయే ప్రభుత్వం టాప్‌లో ఉందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి నెలా ఒకటినే పెన్షన్ల పండుగ చేసుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

**సూపర్ సిక్స్ సూపర్ హిట్..**

సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామని పేర్కొన్నారు. 3 వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఆడబిడ్డల కోసం స్త్రీశక్తి తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగాలన్నదే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. తాను తుగ్లక్‌ను కాదని.. కక్షసాధింపు లేదని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశిస్తూ చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**జగన్ ఓటమితో.. ఏపీకి స్వాతంత్ర్యం**

ప్రజలు సంతోషానికి వీలు లేకుండా గత సీఎం జగన్ పాలన చేశారని చంద్రబాబు ఆరోపించారు. గత ప్రభుత్వంలో కేసులు పెట్టి వేధించారని చంద్రబాబు మండిపడ్డారు. గతంలో జగన్ పర్యటనకు వస్తే చెట్లు నరికేవారని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజలను ఎన్ని ఇబ్బందులు పెట్టాలో.. అన్ని ఇబ్బందులు పెట్టారని ఆరోపించారు. జగన్ ఓటమితో ఏపీకి స్వాతంత్ర్యం వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఏపీలో తుగ్లక్ పాలన పోయిందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# పాపం సుజనా చౌదరి

**విజయవాడ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరి హ్యాపీగా లేరని తెలుస్తుంది. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో టిక్కెట్లను ఇప్పించిన వ్యక్తి ఇప్పుడు బీజేపీలో టిక్కెట్ కోసం అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఎన్నికల్లో విజయవాడ పార్లమెంటు స్థానాన్ని సుజనా చౌదరి ఆశించారు. కానీ తెలుగుదేశం పార్టీకి పొత్తులో భాగంగా వెళ్లింది. మరొకస్థానమయినా కేటాయిస్తారనుకున్నారు. కానీ చివరకు బీజేపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సుజనా చౌదరిని పరిమితం చేసింది. రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన సుజనా చౌదరి ఇప్పుడు కేవలం పశ్చిమ నియోజకవర్గానికే లిమిట్ కావాల్సివచ్చింది. పార్టీ అధ్యక్ష పదవిని ఆశించినప్పటికీ అది మాధవ్ కు దక్కడంతో ఆయన హతాశులయ్యారు.ఇక బీజేపీ నుంచి రాష్ట్ర మంత్రివర్గంలో తనకు చోటు దక్కుతుందని భావించినప్పటికీ అది కూడా చివరకు దక్కలేదు. నామమాత్రపు ఎమ్మెల్యేగానే ఆయన మిగిలిపోవాల్సి వచ్చింది. గెలిచారు కాబట్టి విజయవాడ



పశ్చిమ నియోజకవర్గంలో అడపా దడపా పర్యటిస్తున్న సుజనా చౌదరి ఎక్కువ సమయాన్ని హైదరాబాద్ లోనే గడుపుతున్నారని అంటున్నారు. ఆయన ఢిల్లీ ప్రయాణాలు కూడా పెద్దగా చేయడం లేదు. ఒకనాడు ఢిల్లీలో బీజేపీ పెద్దల వద్ద దగ్గరగా మసిలిన సుజనా చౌదరి నేడు పశ్చిమ నియోజకవర్గంలోని బీజేపీ ద్వితీయ శ్రేణి నేతలతో ముచ్చటించుకోవాల్సి వస్తుంది. ఇది ఆయనలోని అసహనం బయటకు అప్పుడప్పుడు కనిపిస్తుంది. బీజేపీపై ఆగ్రహమా? కూటమి ప్రభుత్వంపై కోపమా? అన్నది తెలియదు కానీ మొత్తం మీద ఆయన అసంతృప్తిలో ఉన్నారు. ఇటీవల ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి కూటమి ప్రభుత్వంపై సంచలన కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలు గడుస్తున్నప్పటికీ గత వైసీపీ ప్రభుత్వ పాలనలానే నడుస్తుందని అన్నారు. అమరావతి రైతుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలవుతున్నా వారి సమస్యలను పరిష్కరించలేదన్నారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణంపై గతంలో విపక్షంలో ఉన్నప్పుడు అనేక విమర్శలు చేశామని, అయితే అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలవుతున్నప్పటికీ దానిపై ఇంతవరకూ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇలా సుజనా చౌదరి తమ అక్కసును ఇలా వెళ్లగక్కుతున్నారని అంటున్నారు. మరి సుజనా చౌదరి ఆంతర్యమేంటో తెలియదు కానీ మొత్తం మీద ఆయన కొంత అసహనంగానే ఉన్నట్లు కనిపిస్తుంది.

# పెట్టుబడుల కోసం పరుగో... పరుగు

**విశాఖపట్నం :** విశాఖలో అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు జరగనుంది. ప్రతిష్టాత్మకంగా నిర్వహించి ఏపీకి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు, నారా లోకేష్ బృందం సింగపూర్లో పర్యటించింది. అక్కడి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించింది. అయితే తాజాగా విశాఖలో పెట్టుబడుల సదస్సుకు సంబంధించి ఢిల్లీ పర్యటనకు వెళున్నారు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్. మధ్యాహ్నంకి ఢిల్లీ చేరుకొని.. ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఐటిసి మౌర్యలో జరిగే సిఐఐ పార్ట్నర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. అక్కడే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తారు. సీఐఐ ఆధ్వర్యంలో విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సుకు తరలిరావాలని కోరనున్నారు.విశాఖ పెట్టుబడుల సదస్సును ఏపీ ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ముందుగానే సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ లో పర్యటించి అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం అయింది. విశాఖలో జరిగే పెట్టుబడుల సదస్సుకు వస్తే ఏపీ ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సాహాలు అందిస్తామని చెప్పారు సీఎం చంద్రబాబు. అంతకుముందు లండన్ లో పర్యటించారు నారా లోకేష్. అలాగే దావోస్ పర్యటనకు కూడా వెళ్లారు. ఆ సమయంలో కూడా దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యారు. వారితో ప్రత్యేక రోడ్డు షో నిర్వహించారు. వాటి ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. విశాఖ సదస్సుతో భారీగా పెట్టుబడులు తేవాలన్నది ప్రభుత్వ ప్రణాళికగా తెలుస్తోంది.మరోవైపు ఏపీ మంత్రుల బృందం దక్షిణ కొరియాలో పర్యటించింది. విశాఖలో నిర్వహించనున్న పారిశ్రామిక పెట్టుబడుల సదస్సుకు తరలి రావాలని అక్కడి ప్రతినిధులను కోరారు మంత్రులు. మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్ రెడ్డి తో పాటు సీనియర్ అధికారులు ఈ బృందంలో ఉన్నారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో ఎల్జి కంపెనీ ప్రతినిధులతో మంత్రుల బృందం సమావేశం అయింది. మరోవైపు విద్యుత్తు వస్తువుల తయారీకి సంబంధించి ఎల్ ఎస్ గ్రూప్ కంపెనీ ప్రతినిధులతో కూడా సమావేశం అయింది. మెడికల్, స్మార్ట్ సూట్ తయారీలో అగ్రగామిగా ఉన్న సు ఆల్ సంస్థ చైర్మన్ చివోంగు లీతో కూడా సమావేశం అయ్యింది మంత్రుల బృందం. వారంతా విశాఖ పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రుల బృందం చెబుతోంది. మొత్తానికైతే విశాఖలో పెట్టుబడుల సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది ఏపీ ప్రభుత్వం. సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మరి ఈ పెట్టుబడుల సదస్సులో ఏ స్థాయిలో.. పరిశ్రమలు ఏర్పాటుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలు ముందుకొస్తారో చూడాలి.

**క్వాంటం కంప్యూటింగ్ అంతా రెడీ**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .. రాష్ట్ర వృద్ధి లక్ష్యాలను, పెట్టుబడుల ఆకర్షణ విధానాలను ఢిల్లీ వేదికగా జరిగిన సదస్సులో పారిశ్రామిక లోకానికి వివరించారు. ఢిల్లీలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ పార్టనర్‌షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు.. ఏపీలో ఉన్న పెట్టుబడి అవకాశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ డాక్యుమెంటరీని సీఎం చంద్రబాబు ఆవిష్కరించిన తర్వాత మాట్లాడారు. ఆదాయాన్ని సృష్టించడం ద్వారానే ప్రజలకు మెరుగైన సేవలను అందించగలమని పేర్కొన్న చంద్రబాబు.. తద్వారా పేదరికాన్ని సమూలంగా నిర్మూలించగలమని స్పష్టం చేశారు.2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ 8.25 శాతం వృద్ధిరేటును సాధించిందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెలల్లోనే పలు కీలక విధానాలను తీసుకువచ్చిందని వెల్లడించారు. సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని తేల్చి చెప్పారు. ఏపీ ఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారినట్లు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏడోసారి సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించబోతున్నట్లు తెలిపిన చంద్రబాబు.. రాష్ట్రాలను ప్రమోట్ చేయడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి సీఐఐ ఒక శక్తిమంతమైన వేదిక అని వెల్లడించారు.భారత్ నుంచి దావోస్ వెళ్తున్న నాయకుల్లో తాను ముందుంటానని.. సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచ పారిశ్రామికవేత్తలతో తాము సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రాల భాగస్వామ్యం లేకుండా భారత దేశ వృద్ధి సంపూర్ణం కాదని ఈ సందర్భంగా చంద్రబాబు తేల్చి చెప్పారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 నినాదంతో తాము ముందుకెళున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2.47 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్య సాధన కోసం 10 నిర్దిష్ట విధానాలను అనుసరిస్తున్నామని చెప్పారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంతో కూడిన సమ్మిళిత వృద్ధిరేటు (పీ4 విధానాన్ని) విధానం అమలు చేస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అతిపెద్ద బలమని.. రాష్ట్రంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## జైలులో నన్ను టెర్రరిస్టులా ట్రీట్ చేశారు

-మొదటిపేజీ తరువాయి

కేసులు పెట్టారు. ఇలా అక్రమ కేసులు పెట్టి సాధించింది ఏంటి?.. పైశాచిక ఆనందం తప్ప మరేమీ లేదు. నన్ను అరెస్ట్ చేసి నా తల్లిదండ్రులను మానసిన వేదనకు గురి చేశారు. 73 రోజులు.. దాదాపు రెండు నెలలు జైల్లో పెట్టారు. గౌరవ కోర్టు నాకు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ ఆర్డర్‌లో కోర్టు చెప్పినవన్నీ నిజాలే. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నా. చివరిగా ఒకటే చెబుతున్నా.. నేను ఎక్కడా వెనక్కి తగ్గేది లేదు. ప్రజలు అందరూ గమనిస్తున్నారు. ప్రభుత్వం చేయాల్సిన పనులు పక్కన పెట్టి డైవర్షన్ చేస్తున్నారు. నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఎప్పుడు తెలుగుదేశం(%ఞ్జా%) పార్టీ అధికారం ఉన్నా.. తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్‌లు చేస్తున్నారు. 2014-2019 మధ్య కూడా నాపై తప్పుడు కేసులు పెట్టారు. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతీసారి.. ఇబ్బందులు పెడుతూనే ఉన్నారు. రకరకాల అక్రమ కేసులు పెట్టి.. డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. నన్ను జైలులో దారుణంగా చూశారు. ఏదో టెర్రరిస్టు మాదిరిగా ట్రీట్ చేశారు. ఎవరితో నన్ను మాట్లాడనివ్వలేదు. సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. విజయవాడ నుంచి మానిటరింగ్ చేశారు, అధికారులు కూడా భయపడే పరిస్థితి ఉండేది. నాతో ఒక్క అధికారి కూడా మాట్లాడలేదు. కోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు జైలు అధికారులు వసతులు కల్పించలేదు. నన్ను కలిసే వారిపై కూడా నిఘా పెట్టారు. వ్యక్తికి ఉండాల్సిన ప్రాథమిక హక్కులను కూడా ఉల్లంఘించారు' అని చెప్పుకొచ్చారు.

## రాజమహేంద్రవరం-తిరుపతి విమాన సర్వీసు ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బుచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో తిరుపతికి విమాన సర్వీసులు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. టికెట్ ధర మొదటి 35 సీట్లకు రూ.1999, తర్వాత 35 సీట్లకు రూ.4000 మూడు నెలలపాటు అందుబాటులో ఉంటుందన్నారు. దిల్లీ, ముంబయికి ప్రారంభించిన విమాన సర్వీసులు నిండుగా నడుస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులో షిర్డీ, వారణాసి, కొచ్చి తదితర ప్రాంతాలకు సర్వీసులు ప్రారంభిస్తామన్నారు. పురందేశ్వరి మాట్లాడుతూ తిరుపతికి విమాన సర్వీసును ప్రారంభించుకోవడం శుభపరిణామమని చెప్పారు. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టు నుంచి పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతోందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సర్వీసులు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థ ఈ విమాన సర్వీసులను నడపనుంది. దీని ద్వారా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వాసులకు ఆకాశయానం ద్వారా ఆధ్యాత్మిక యాత్ర దగ్గరకానుంది. రెండో తేదీ నుంచి షెడ్యూల్ ప్రకారం ఈ సర్వీసు అందుబాటులోకి రానుంది. మంగళ, గురు, శనివారాల్లో అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థ దీన్ని నడపనుంది.

**బాలయోగి జీవితం ఎన్నో తరాలకు ఆదర్శం: రామ్మోహన్ నాయుడు**

దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి జయంతి సందర్భంగా రామ్మోహన్‌నాయుడు నివాళులర్పించారు. పాత పార్లమెంట్ భవనం సెంట్రల్ హాల్‌లో బాలయోగి చిత్రపటం వద్ద ఆయన అంజలి ఘటించారు. బాలయోగి జీవితం ఎన్నో తరాలకు ఆదర్శమని చెప్పారు. కోనసీమ గడ్డ నుంచి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో లోక్‌సభ స్పీకర్‌గా ఆయన పనిచేసి తెలుగువారి కీర్తిని ఎల్లలు దాటించారన్నారు. ఆయన సేవలు దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సానా సతీశ్, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలిలో బలం కోసం కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయాలను తప్పుపడుతోంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పావులు కదుపుతోంది. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులను అడ్డుకుంటుంది. ఈ క్రమంలో తాజాగా రాజకీయ హింసలో బలైన ఓ వ్యక్తి కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలనుకున్న కూటమి ప్రభుత్వానికి శాసనమండలిలో చుక్కెదురు అయ్యింది. ఆ బిల్లును శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంది. ఈ క్రమంలోనే కూటమి పునరాలోచనలో పడింది.2019లో వైసీపీఅధికారంలోకి వచ్చిన తర్వాత ఇదే పరిస్థితి ఎదురయింది. శాసనసభలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. కానీ శాసనమండలిలో మాత్రం తెలుగుదేశం పార్టీ హవా కొనసాగింది. ఈ క్రమంలో మూడు రాజధానులకు సంబంధించిన బిల్లు శాసనమండలిలో ఆమోదానికి నోచుకోలేదు. టిడిపి ఎమ్మెల్సీలు అడ్డుకోవడంతో ఆ పరిస్థితి ఎదురయింది. దీనిని తీవ్ర అవమానంగా భావించారు అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి. ఏకంగా శాసనమండలి రద్దుకు శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద ఆ నిర్ణయం పెండింగ్లో ఉండిపోయింది. అయితే ఇప్పుడు అదే పరిస్థితి టిడిపి కూటమికి ఎదురు కావడంతో.. ఏం చేయాలన్న ఆలోచనలో ఉంది కూటమి ప్రభుత్వం.అయితే తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఏసురత్నం కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ హింసలో చనిపోయిన వ్యక్తి కుమారుడికి ఉద్యోగం ఇవ్వడంలో తప్పు లేదని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన విషయంలో చర్చ ప్రారంభం అయ్యింది. ఆయన పార్టీ మారే ఉద్దేశంతో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఎప్పుడైతే బిల్లుకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పావులు కదిపిందో.. అప్పుడే టిడిపి కూటమి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలను ఆకర్షించే ప్రయత్నం చేసిందని టాక్ వినిపిస్తోంది. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఏసురత్నం ఈ తరహా వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్ అవుతోంది. ఏసు రత్నం పోలీస్ శాఖలో పనిచేసేవారు. వడ్డెర కులానికి చెందిన ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2019లో పోటీ చేశారు. ఓటమి చవి చూడడంతో జగన్మోహన్ రెడ్డి ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. అయితే తాజాగా మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. ఆయన మనసు మారినట్లు సమాచారం.వచ్చే శాసనసభ సమావేశాల నాటికి శాసనమండలిలో టిడిపి కూటమికి స్పష్టమైన ఆధిక్యత లభించేలా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్సీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. మరికొందరు పదవీ విరమణ చేశారు. ఇంకొందరు కూటమితో టచ్ లో ఉన్నారు. దీంతో ఓ నలుగురు ఎమ్మెల్సీలను ఇటు వైపు లాక్కుంటే.. తప్పకుండా శాసనమండలి కూటమి చేతిలోకి రావడం ఖాయం. అయితే తాజాగా వైసీపీ ఎమ్మెల్సీ ఏసురత్నం వ్యాఖ్యలతో ఒకరు ఖాయమని తెలుస్తోంది. మిగతా ముగ్గురు ఎవరన్నది తేలాల్సి ఉంది.

## స్మార్ట్ సిటీల నిర్మాణం కోసం దక్షిణ కొరియాలో మంత్రుల పర్యటన

**అమరావతి :** ఏపీలో స్మార్ట్ సిటీల నిర్మాణం అధ్యయనం, రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం దక్షిణ కొరియాలో మంత్రుల బృందం పర్యటిస్తోంది. ఇందులో భాగంగానే అక్కడి సియోల్ సమీపంలో జరుగుతున్న స్మార్ట్ లైఫ్ వీక్ ఎక్స్ పో%-% 2025 ను మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్




కన్నబాబు సందర్శించారు. వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఆర్గనైజేషన్,సియోల్ మెట్రోపాలిటన్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరుగుతున్న ఎక్స్ పో నీ సందర్శించిన మంత్రి. ఫ్యూచర్ సిటీస్ లో అఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)థీమ్ తో జరుగుతున్న ఎక్స్ పో. ప్రపంచవ్యాప్తంగా 200 నగరాల నుంచి 300 ప్రముఖ కంపెనీలు,60,000 మంది హాజరు. భవిష్యత్ స్మార్ట్ సిటీల నిర్మాణం,సుస్థిర ప్రజా జీవనంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,రోబోటిక్ టెక్నాలజీని ఎలా ఉపయోగించాలని దానిపై ఎక్స్ పో నిర్వహణ. సిటీ నెట్ సీఈవో చాంగ్ జే బక్‌తో సమావేశమైన మంత్రి నారాయణ. సుస్థిరమైన పట్టణాభివద్ధి లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు పనిచేస్తున్న సిటీ నెట్. పర్యావరణహితమైన సంపూర్ణ పట్టణాభివద్ధికి ఏపీకి సహకరించాలని వారు నిర్ణయించినట్లు వెల్లడించారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143